


2014 డిసెంబర్ 18

స్నేహితుడైన భగవంతునితో ఒక స్నేహితుడు(ఆత్మ)

స్మృతికి రావలసిన మొదటి విషయము

నేను నా కళ్ళు తెరిచిన మొదటి క్షణం, నేను ఒక ఆత్మ అని భావిస్తాను: నేను మధురమైన ఇంటి నుంచి, ఈ ప్రపంచానికి ప్రకాశం యొక్క వెలుగులు ఇవ్వడానికి వచ్చాను.

నేను ఎవరు?

నేను బాబా యొక్క స్నేహితుణ్ణి.  బాబాతో నాకు పరిపక్వమైన, నిజాయితీ కలిగిన సంబంధం ఉంది.  నేను బాబాతో ఏ విషయాన్నీ దాచిపెట్టను.

నేను ఎవరికి చెందుతాను?

బాబా తో ఆత్మ యొక్క సంభాషణ:

మధురమైన బాబా.. గుడ్ మోర్నింగ్..

మీతో  స్నేహం ద్వారా, అమృత వేళ ఎలా సులభంగా ప్రాప్తులను పొందవచ్చో తెలుసుకున్నాను. నేను ఈ సమయం యొక్క పూర్తి లాభాన్ని పొందుతాను. మీరు భగవంతుడు మరియు నా స్నేహితుడు. మీరు భాగ్య విధాత, వర ధాత మరియు నా స్నేహితుడు. మీరు నేను అడక్కుండానే అపారమైన భాగ్యాన్ని మరియు వరదానాలని ఇచ్చారు.

అత్మతో బాబా యొక్క సంభాషణ:

మధురమైన పిల్లవాడా..లేచి నాతో కుర్చో...

ఈ సమయంలో బాప్ దాదా నీతో తీరిగ్గా  మరియు  హృదయ పూర్వకంగా మాట్లాడుతారు. నేను తీరిగ్గా నీ అభ్యర్ధనను వింటాను.  నీ బలహీనతలను తొలగిస్తాను మరియు నీ పాప కర్మలను క్షమిస్తాను. నీ ప్రేమను మరియు అల్లరిని చూస్తాను. నేను నీకు సావదానంగా

అందుబాటులో ఉన్నాను. అమృత వేళ మన కలయిక వృత్తి పరమైనది కాదు. ఇక్కడ నేను పవిత్రత, శాంతి మరియు సంపన్నత నీకు ఇవ్వడానికి స్నేహితుడినై నీ కోసం ఉన్నాను.

ప్రేరణ పొందుట:

నా మనస్సులో భౌతిక అలోచలను తీసివేసి.. మనస్సును శాంతి సాగరుడైన.. బాబా మీద ఏకాగ్రం చేస్తాను… బాబా నుంచి సేవ కొరకు పవిత్రమైన, ప్రేరణ కలిగించే సంకల్పాలను పొందుతున్నాను.

బాబా నుంచి వరదానములను పొందుట:

సూక్ష్మ వతనం లో నా ఫరిస్తా స్వరూపాన్ని ధారణ చేస్తున్నాను.. బాబా యొక్క ప్రియమైన, పవిత్రమైన మరియు శక్తివంతమైన దృష్టి ద్వారా నేను వరదానాలను పొందుతున్నాను. నీవు నీ శుభ కర్మల యొక్క ఫలితం, కేవలం సత్య యుగంలోనే కాదు, ఇప్పుడు సంగమ యుగంలో కూడా పొందుతావు. ఎందుకంటే నీవు వినయంతో, ఒక్క బాబాను హృదయాలో ఉంచుకుని సేవ చేస్తున్నావు. దీని వలన నీవు సంతోషమనే తాజా ఫలాన్ని, అతీంద్రియ సుఖాన్ని, తేలిక తనాన్ని ఈ శ్రేష్ట మైన జీవితం లోని ప్రతిరోజు అనుభవం చేసుకుంటున్నావు .

బేహద్ సూక్ష సేవ (చివరి 15 నిమిషాలు..)

నేను పై వరదానాన్ని దాత గా అయ్యి ఈ ప్రపంచానికి ఇస్తున్నాను. నేను ఈ వరదానాన్ని బాబా నుంచి తీసుకుని ఈ మొత్తం ప్రపంచానికి నా శుభ సంకల్పాల తో బహుమతి రూపము లో ఇస్తున్నాను… నా ఫరిస్తా స్వరూపం లో ఈ భూప్రపంచాన్ని చుట్టి వస్తూ అత్మలందరికి ఈ వరదానాన్ని ఇస్తున్నాను.

నిద్రకు ఉపక్రమించే ముందు:

నేను శబ్ధానికి అతీతమైన స్తితిలో స్తితమౌతున్నాను. నేను మానసికంగా కాని, భౌతింగా కాని ఎవరికీ ఆకర్షితం కాలేదు కదా అని పరిశీలించు కుంటున్నాను. నేను ఎవరితోనైన అగౌరవంగా ప్రవర్తించానా? అని చెక్ చేసుకుంటున్నాను. ఒక వేళ అలా చేసి వుంటే బాబా కి చెబుతున్నాను. ఏవైనా భౌతిక ఆకర్షణలకు లేదా స్వార్ధ ప్రయోజనాలకు లోను కాలేదు కదా? నేను చేసిన కర్మలను చార్ట్ లో రాసి 30 నిమిషాల యోగం ద్వారా ఆ కర్మల యొక్క

ప్రభావాన్ని తొలగిస్తున్నాను. నేను శుద్ధమైన మరియు నిర్మలమైన హృదయంతో నిద్రిస్తాను.